REGD No. H 18

విడిప్రతి 0–25 పై.

26–8–66 శుక్రవారం

# జమీన్‌రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 38 ] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [ సంచిక 34



"ఎత్తులు, జిత్తులు; కుట్రలు, కుతంత్రాలు; బెదరింపులకు లొంగేవారులేరు" అని 18 తేది పి సి సి సమావేశంలో రౌద్రాకారంతో గర్జిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి.


# కథ మొదటికి వచ్చింది- సభ్యుల గిరాకి హెచ్చింది!

మా హైదరాబాదు విలేఖరి

పి సి సి ఎలక్షన్ కమిటీ ఎన్నిక కథ మళ్లీ మొదటికి వచ్చింది. రాజీప్రయత్నం విఫలమైంది; ఎన్నికజరుపుటకే నిర్ణయింప బడింది.

సంజీవరెడ్డిగారు సూచించినట్లు తన అభ్యర్థి నియామకానికైనా అంగీకరించాలి; లేదా ఎన్నికైనా జరపాలి అనే ధృఢవైఖరిని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు అవలంబించారు. ఉభయులకు అంగీకార యోగ్యుడైన అభ్యర్థిని కాంగ్రెస్ అధ్యక్షుడు నియమించాలి; లేదా పి సి సి సభ్యులలొంచి తాను సవరించి, నియమావళి ప్రకారం ఎన్నిక నిర్వహించాలి అనేది సయోధ్య

—కొరవ 5 వ పేజీలో



వాకౌట్ సమయంలో హాలులోపలి దృశ్యం. పైన గ్యాలరీలలో వున్నవారు ప్రేక్షకులు.

గతవారం శేషాలు

## హైదరాబాదు విశేషాలు

★ బలంవుంటే వాకౌట్ ఎందుకు?

★ గోపాలరెడ్డిగారి వైఖరి స్పష్టమే

★ కామరాజుగారు ఏమి చెప్పారు?

★ సయోధ్యీయుల్లో సమావేశప్రభావం

★ ఏ. సి. నాయకత్వం ఏమైంది?

★ పత్రికలవారికి అంత దురదెందుకు?

( మా రాజకీయ పరిశీలకుడు )

18 తేది పి సి సి సమావేశాన్నిగూర్చి గతవారం కొన్ని విశేషాలిచ్చాము. అవ శేషాలు కొన్ని ఈవారం చదవండి —

18 తేదికి ముందైతే ప్రదేశ్ కాంగ్రెస్ లో బలాబలాలనుగూర్చి ఎవరు ఏమిచెప్పుకున్నా చెల్లిపొయ్యేది. ఒకసారి స్పష్టంగా, అనుమానాలకు ఆస్కారం లేకుండా బలం తేలిపోయినప్పుడు, ఇంకాకూడా దాన్ని గూర్చి అసత్యప్రచారం జరగడం, బలహీనతను ఇంకా కప్పిపుచ్చుకొనుటకు ప్రయత్నించడమే అవుతుంది.

ఈవిషయంలో ఇంకా ఎవరైనా రాజకీయవాదుల్లో పొరపాటు అభిప్రాయం నాటుకొనిపోయివుంటే వుండవచ్చు; ప్రజల్లోమాత్రం, సామాన్య ప్రజల్లో సయితం, ఎలాంటి అపోహలులేవు. సయోధ్యీయులకు సరిగా లెక్క పెట్టలేము అరి. ఇదీ ఒకకుంటి సాకే! దీనికికూడా సమాధానం అదే-బలం వుంటే ఎందుకు బయటకు పోవాలిఅని!

కాస్త లోతుగా ఆలోచించే రాజకీయ వాదులు ఇంకోవిషయం పరిశీలించమంటున్నారు. ముఖ్యమంత్రి వర్గీయులు ప్రవేశపెట్టిన తీర్మానం ఒకవిధంగా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌కు వ్యతిరేకమైంది; వారిపట్ల అవిశ్వాసాన్ని ప్రకటించేది. సయోధ్యీయులు సూచించిన సవరణ కామరాజ్‌కు అనుకూలమైంది; వారిపట్ల గౌరవాన్ని ప్రకటించేది; వారి అభిమానాన్ని చూరగొనుటకు అవకాశం కల్పించేది. ఆ సవరణను ప్రాతపూర్వకంగా ప్రతిపాదించి, తమకు బలంలేక ఆ సవరణ ఆమోదించబడే అవకాశం లేకపోయినా,



"అనవశ్యము, అక్రమమైన ఈ తీర్మానానికి నిరసనగా వాకౌట్ చేస్తున్నాము" అని ప్రకటిస్తున్న కేంద్రమంత్రి శ్రీ కొత్త రఘురామయ్య.

బలం అనేదివుంటే వారెందుకు వాకౌట్ చేయాలి? నాటి సమావేశంలో తమసంఖ్య ఎక్కువైతే అధికారవర్గంవారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఎందుకు ఓడించకూడదు? ఈ ప్రశ్నలు పత్రికలు చదివే సామాన్య రాజకీయపరిజ్ఞానం కలవారువేస్తున్నవి. దీనికి సయోధ్యీయుల సమాధానం, ఓటింగుకు పెట్టవలసిందిగా పట్టుబట్టివుంటే అప్పటి పరిస్థితి విచిత్రంగావుండేది. ముఖ్యమంత్రి వర్గీయులను ఇరుకున పెట్టుటకు; వారిని కామరాజ్ వ్యతిరేకులుగా రుజువుచేయుటకు వీలుగావుండేది. సయోధ్యీయులు అంతదూరం ఆలోచించలేదు.

—కొరవ 5 వ పేజీలో

## స్వతంత్రపార్టీ రాజకీయ పాఠశాల

16–9–66 తేది నుండి, 22–9 66 తేది వరకు నెల్లూరు లో అచార్య రంగా - అచార్య రత్నస్వామి - డాక్టరు హండే - శ్రీ పి. రాజగోపాలనాయుడు - శ్రీ పి. కోటేశ్వరరావు - శ్రీ ఆర్. ఆర్. నిప్పాణి - శ్రీ సుంకర సత్యనారాయణ - శ్రీ జి. హనుమంతరావు - శ్రీ యస్. విజయరాజకుమార్ - శ్రీ కె. రోశయ్యగుప్త, శ్రీ ఎం. రామమూర్తి మున్నగువారు

**బోధనాచార్యులుగా వస్తున్నారు.**

18 సం॥లకు మించి, 30 సం॥లలోపు వయస్సుగల నెల్లూరుజిల్లా విద్యార్థులకు మాత్రమే ప్రవేశము గలదు 1-9-66 తేది లోపు చేరు దరఖాస్తులు మాత్రమే అంగీకరించబడును.

వివరములు కావలసినవారు శ్రీ ధనెంకుల నరసింహం. కార్యదర్శి, నెల్లూరుజిల్లా స్వతంత్రపార్టి, నెల్లూరు 2. సంప్రదించవలెను.

—ఆహ్వాన సంఘము.

